## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:33 | సోమవారం అక్టోబర్ 19, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

- తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా సాగుతున్నాయి.
- హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



2లో..

# 'ఓటు చోరీ'కి

## వాళ్లు మూల్యం చెల్లించుకుంటారు! - రాహుల్



- సీఈసీపై ఓటు చోరీ ఆరోపణలు.
- మోదీ, అమిత్ షా మద్దతు ఉందని విమర్శ.
- విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించడంపై ఆగ్రహం.
- దేశంలో విద్యా వ్యవస్థ బహిష్కరణ వ్యవస్థగా మారిందని వ్యాఖ్య.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సీఈసీ ఓటు చోరీకి పాల్పడ్డారనే విషయం యావత్ ప్రపంచానికి తెలుసునని, ఆయనకు అమిత్ షా, ప్రధాని మోదీ మద్దతుగా నిలిచారని ఆరోపించారు. ఇందుకు వాళ్లు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.
గోవాలో రాష్ట్ర కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న రాహుల్.. నేతలు, కార్యకర్తలతో కలిసి రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గతంలో మనకు ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థ ఉండేదని, కానీ.. ఇప్పుడు మాత్రం నిరసనలు చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగిస్తున్నారని విమర్శించారు.

2లో..

# కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు



- తొక్కిసలాటలో 19 మంది మృతి, 25 మందికి గాయాలు.
- నిర్వాహక కమిటీ సభ్యులు సహా ఏడుగురి అరెస్ట్.
- ఘటనపై దర్యాప్తునకు సిట్, ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు.
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగాలు.
- క్షతగాత్రుల వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటన.

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చోర్‌బగాన్ సర్బజనీన్ (సర్వజనీన) దుర్గా మండపంవద్ద శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట (ఖశీశ్రీన్ఘ్ఝు జూఖఅఝుశ్రీ ఝుఎజూవసవ)లో 19మంది మృతిచెందారు. ఈ క్రమంలో ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిర్వాహక కమిటీ సభ్యులతో సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. వారి నిర్లక్ష్యం వల్ల నిర్వహణ చర్యల్లో లోపాలు చోటు చేసుకొన్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గాయపడిన 25మందిని మెరుగైన చికిత్స కోసం కలకత్తా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు (వీజ౧) తరలించారు. ప్రమాదం నేపథ్యంలో చోర్‌బగాన్ సర్బజనీన్ (సర్వజనీన) దుర్గా మండపాన్ని మూసివేసినట్లు అధికారులు వెల్లడించారు.

2లో..

## తితిదే ఆధ్వర్యంలో కుప్పంలో 'శ్రీ మహాలక్ష్మి దీప పూజ'



కుప్పం పట్టణం: తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 20న కుప్పంలో ' శ్రీ మహాలక్ష్మి దీప పూజ' నిర్వహించనున్నారు. విజలాపురం రోడ్-కుప్పం చెరువు కట్ట దగ్గర నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 15వేల మంది మహిళలు పాల్గొననున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి. 8 గంటల వరకు ఈ క్రతువు కొనసాగనుంది. మంగళ ధ్వనితో ప్రారంభమై.. అమ్మవారి గోవిందనామాలతో శ్రీమహాలక్ష్మి దీప పూజ కార్యక్రమం సమాప్తమవుతుంది.

# ఫ్యూచర్ సిటీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన..

## పోలీస్ కమిషనరేట్ ప్రారంభం, అభివృద్ధిపై సమీక్ష

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు (సోమవారం) ఫ్యూచర్ సిటీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 3:30 గంటలకు ఇబ్రహీంపట్నంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన అంశాలను పరిశీలించనున్నారు.
అనంతరం సాయంత్రం 6 గంటలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (నియామ్ ) క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం తర్వాత ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో చేపట్టనున్న కార్యక్రమాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## ఆర్టీసీ టికెట్ ధరలు పెంచి పండుగ సంబురం లేకుండా చేశారు

- పండుగ స్పెషల్ బస్సుల పేరుతో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని విమర్శ.
- జేబీఎస్--కరీంనగర్ టికెట్ రూ.230 నుంచి రూ.400కు పెంపు.



2లో..

## ఓటమి భయంతోనే వైకాపా నేతల అరాచకాలు: ధూళిపాళ్ల నరేంద్ర

- ఓటమి భయంతోనే వైకాపా అరాచకాలకు పాల్పడుతోందని విమర్శ.
- పోలింగ్ కేంద్రాల వద్ద దాడులకు పాల్పడుతున్నారని ఆరోపణ.
- ఐదు చోట్ల ఘటనలను రాష్ట్రమంతా జరిగినట్లు



2లో..

# సలాలా నుంచి బయలుదేరిన ఐఎన్ఎస్ సుదర్శిని

## 'లోకయాన్--2026'లో కొనసాగుతున్న సముద్రయానం



భారత నౌకాదళానికి చెందిన మూడు తెరచాప స్తంభాల శిక్షణ నౌక ఐఎన్ఎస్ సుదర్శిని ఒమన్‌లోని సలాలా నౌకాశ్రయం నుంచి బయలుదేరింది. అక్టోబర్ 14 నుంచి 17 వరకు అక్కడ పర్యటించిన ఈ నౌక, చారిత్రాత్మక 'లోకయాన్--2026' సముద్రయాత్రను కొనసాగిస్తోంది.
సలాలా పర్యటనలో భారత నౌకాదళం, రాయల్ నేవీ ఆఫ్ ఒమన్ సిబ్బంది మధ్య వృత్తిపరమైన పరస్పర చర్చలు, క్రీడా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలు ఇరు దేశాల నౌకాదళాల మధ్య స్నేహబంధాన్ని, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేశాయి.
పదో నెలలోకి ప్రవేశించిన లోకయాన్--2026 యాత్ర భారత సముద్ర వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. నౌకాదళ శిక్షణార్థుల్లో నౌకాయాన నైపుణ్యాలు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ యాత్ర దోహదపడుతోంది.
అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తూ భారతదేశ సౌహార్ద రాయబారిగా ఐఎన్ఎస్ సుదర్శిని సముద్ర భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తోంది. 'వసుధైవ కుటుంబకం' స్ఫూర్తిని చాటుతూ, వివిధ ప్రాంతాల భద్రత, అభివృద్ధికి పరస్పర సహకారాన్ని పెంపొందించే 'మహాసాగర్' దార్శనికతను ముందుకు తీసుకెళ్తోంది.

## పాయకరావుపేట నియోజకవర్గ కూటమి నేతలతో హోం మంత్రి అనిత భేటీ



పాయకరావుపేట: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ కూటమి నేతలతో హోం మంత్రి అనిత భేటీ అయ్యారు. స్థానిక ఎన్నికలపై 4 మండలాల నేతలతో సమీక్ష నిర్వహించారు. తెదేపా, జనసేన, భాజపా నేతలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



2లో..

# సంపాదకీయం

## ఆనాటి ధన్‌ఖడ్ వెనుక అసలు కథ..

భారతదేశ పురోభివృద్ధిని అడ్డుకోవడంతోపాటు దేశంలో రాజకీయ నాయకత్వాన్ని బలహీనపరచడానికి విదేశీ శక్తులు... ముఖ్యంగా అమెరికాలోని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయా? ప్రముఖ న్యాయవాది, మాజీ సొలిసిటర్ జనరల్ హరీశ్ సాల్వే కూడా తాజాగా ఇలాంటి ఆరోపణలే చేశారు. సాల్వే వంటి వారి వ్యాఖ్యలను, ఆరోపణలను తేలికగా తీసి పారేయకూడదు. మన దేశ అంతర్గత వ్యవహారాలలో విదేశీ శక్తుల జోక్యంపై ఆరోపణలు వినిపించడం కొత్త కాదు. దివంగత ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఎలాంటి అలజడి ఏర్పడినా, వాటి వెనుక విదేశీ శక్తుల పాత్ర ఉందని ఆరోపించేవారు. భారతదేశం బలమైన శక్తిగా ఎదగడాన్ని అమెరికా వంటి దేశాలు సహజంగానే జీర్ణించుకోలేవు. తమ దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతూ, తమ పెద్దన్న పాత్రను భారతదేశం అంగీకరించాలని అమెరికా కోరుకుంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ నేపథ్యంలో హరీశ్ సాల్వే వంటి వారి ఆరోపణలను కొట్టిపారేయలేము. 'సర్'కు వ్యతిరేకంగా ఓట్ చోరీ పేరిట కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఇటువంటి ఆరోపణలకు ప్రాధాన్యం సంతరించుకుంటోంది. కొంతకాలం క్రితం శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో జెన్--జీ ఉద్యమాలు రావడం, ప్రభుత్వాలు పతనం కావడం తెలిసిందే. జనాభా పరంగా చైనాతో పోటీపడుతూ ఆర్థికంగా ఎదుగుతున్న భారతదేశం ఇప్పుడు అంతర్జాతీయ ఉత్పత్తులకు అతి పెద్ద మార్కెట్‌గా అవతరించింది. ఈ కారణంగా భారతదేశంలో తమకు అనుకూల ప్రభుత్వాలు ఉండాలని, ప్రభుత్వాల విధానాలు తమ వ్యాపార, రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని విదేశీ శక్తులు కోరుకోవడం సహజం.

హరీశ్ సాల్వే ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియాలంటే ఒక ఏడాది వెనక్కు వెళ్లాలి. అప్పుడు భారత ఉప రాష్ట్రపతిగా ఉండిన జగదీప్ ధన్‌ఖడ్ ఉన్నపళంగా రాజీనామా ఎందుకు చేశారు? అందుకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? విదేశీ శక్తులతో ఆయన చేతులు కలిపారా? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిరపరచి ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసే ప్రయత్నాలు జరిగాయా? ఈ ప్రశ్నలకు సమాధానం లభిస్తే తెర వెనుక ఏం జరిగిందో తెలుస్తుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్‌వర్మను అభిశంసించే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో తలెత్తిన విభేదాల వల్ల జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశారని అప్పట్లో అందరూ భావించారు. సదరు ప్రచారాన్ని మీడియా కూడా నమ్మింది. అయితే తెర వెనుక జరిగింది మరొకటి అని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీని బలహీనపరచడానికి అమెరికాలోని కొన్ని శక్తులు ప్రయత్నించాయి. తమ ప్రయత్నాలకు ఊతం ఇచ్చి ముందుకు తీసుకువెళ్లేది ఎవరా? అని ఆరా తీశారు. ఈ క్రమంలో అప్పటి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, అనిల్ అంబానీలను ఆ శక్తులు ఎంచుకున్నాయట! ఈ ఇరువురూ ప్రధాని మోదీని ఏం చేయగలరు? అన్న ప్రశ్న రావడం సహజం. 2024 సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి సొంతంగా మెజారిటీ లభించలేదు. దీంతో బిహార్‌లోని జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం పార్టీలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నరేంద్ర మోదీకి ఏర్పడింది.

టీడీపీ, జేడీయూతోపాటు చిరాగ్ పాశ్వాన్, అరవింద్ కేజ్రీవాల్ వంటి వాళ్లు సహకరిస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం పతనం అవుతుందని, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయవచ్చునని ఆ శక్తులు అంచనాకు వచ్చాయి. పిల్లి మెడలో గంట కట్టేది ఎవరు? అని ఆరా తీసిన సదరు శక్తులకు అప్పటి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కనిపించారట! రాజ్యసభ చైర్మన్‌గా ఉన్న ఆయన అయితే రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపడం సులువు అవుతుందన్న నిర్ణయానికి వచ్చిన విదేశీ శక్తులు ఆయనను సంప్రదించగా ఓకే చెప్పారట. ధన్‌ఖడ్‌ను కలిసే ముందు ఆయా రాజకీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపే బాధ్యతను అనిల్ అంబానీకి అప్పగించారట! అయితే, అనిల్ అంబానీ కొంత మేరకు మాత్రమే తన పాత్రను పోషించగలిగారు. వ్యాపార పరంగా దెబ్బతిన్న అనిల్ అంబానీని ప్రధాన రాజకీయ పార్టీలు సీరియస్‌గా తీసుకోలేదు. అనిల్ అంబానీ నుంచి ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదు. జేడీయూ అధినేత నితీశ్‌కుమార్, ఆప్ అధినేత కేజ్రీవాల్‌ను మాత్రమే అనిల్ అంబానీ కలుసుకోగలిగారని చెబుతున్నారు. అప్పటికే అనారోగ్యంతో ఉన్న జేడీయూ నేత నితీశ్‌కుమార్ కూడా అనిల్ అంబానీ ప్రతిపాదనలను సీరియస్‌గా తీసుకోలేదు. ఇక కేజ్రీవాల్ వంటి వారు జగదీప్ ధన్‌ఖడ్‌ను కలిసినట్టు అప్పట్లోనే వార్తలొచ్చాయి. అమెరికాలోని శక్తులు మన దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోబోతున్నాయని ఉప్పందుకున్న కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు మరింత సమాచార సేకరణలో పడ్డాయి. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఏదో జరగబోతోందని తెలుసుకున్న చంద్రబాబు, నితీశ్‌కుమార్, చిరాగ్ పాశ్వాన్ వంటివారు విషయాన్ని ప్రధాని మోదీని కలిసి వివరించినట్టు తెలిసింది. అప్పటికే నిఘా వర్గాల ద్వారా కొంత సమాచారాన్ని సేకరించుకున్న ప్రధాని మోదీ ఈ అంశంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను ఎవరెవరు కలుసుకున్నారో ఆరా తీశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రి లోకేశ్‌ను కూడా ఆరా తీశారు. తాను అప్పుడే కాదు -- ఎప్పుడూ జగదీప్ ధన్‌ఖడ్‌ను కలవలేదని ఆయన కేంద్ర పెద్దలకు స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఎవరి సహకారం తీసుకోవాలని అనుకున్నారో వారందరూ తెర వెనుక జరుగుతున్న కుట్రల గురించి ప్రధాని మోదీకి చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ధన్‌ఖడ్, అనిల్ అంబానీ పాత్రను కేంద్ర పెద్దలు ధ్రువీకరించుకున్నారు. ధన్‌ఖడ్‌పై ఉన్న పాత ఈడీ కేసులను తిరగదోడారు. అనిల్ అంబానీపై ఈడీ విచారణ వేగవంతం కావడం అప్పుడే జరిగింది. దీని వెనుక ఇంత కథ నడిచిన విషయం బయటి ప్రపంచానికి తెలియదు. రొటీన్‌గా ఈడీ విచారణ జరుగుతోందని మాత్రమే అంతా భావించారు. ప్రధానికి నమ్మకమైన మిత్రులుగా ఉన్న చంద్రబాబు, నితీశ్‌కుమార్‌ను కదపడం ద్వారా ఈ కుట్ర వెనుక ఉన్నవారు పప్పులో కాలేశారు. తెర వెనుక జరిగిన దాన్ని రూఢీ చేసుకున్న తర్వాత కేంద్ర పెద్దలు రంగంలోకి దిగి ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేయవలసిందిగా జగదీప్ ధన్‌ఖడ్‌కు హుకుం జారీ చేశారు. తమ ఆదేశాలకు అనుగుణంగా రాజీనామా చేసి వెళ్లిపోకపోతే ఏం జరుగుతుందో కూడా ఆయనకు స్పష్టం చేశారు. దీంతో ఖిన్నుడైన ధన్‌ఖడ్ రాష్ట్రపతి అపాయింట్మెంట్ కూడా తీసుకోకుండా రాష్ట్రపతి భవన్‌కు నేరుగా వెళ్లి రాజీనామా సమర్పించి అధికారిక వాహనాన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ఈ సంఘటన జరిగి ఏడాది దాటుతున్నా ఉప రాష్ట్రపతి అంత హఠాత్తుగా ఎందుకు రాజీనామా చేశారో అటు కేంద్ర ప్రభుత్వంగానీ, ఇటు ధన్‌ఖడ్ గానీ ఇప్పటికీ చెప్పలేదు. తెరవెనుక ఏం జరిగిందో కొద్ది మందికే తెలుసు. అలా తెలిసిన వాళ్లు ఇన్నాళ్లకు అసలు సంగతి నాకు చెప్పారు.

### 'కాక్రోచ్' పుట్టుక వెనుక...

ఇప్పుడు హరీశ్ సాల్వే వంటి వారి ఆరోపణలతో విదేశీ శక్తుల పాత్ర మళ్లీ చర్చనీయాంశం అయింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ తొలుత ఆందోళన చేసింది. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం కూడా కాకతాళీయంగా జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బొద్దింకలు అని యథాలాపంగా వాడిన పదం ఆ పార్టీ ఆవిర్భావానికి కారణం అవడం ఆశ్చర్యం కలిగించక మానదు. అప్పుడు అమెరికాలో ఉన్న అభిజీత్ దీప్కే సరదాగానో, సీరియస్‌గానో తెలియదుగానీ బొద్దింకల బొమ్మలతో కాక్రోచ్ జనతా పార్టీ పోస్టులు పెట్టడంతో గంటలు, రోజుల వ్యవధిలోనే వాటి వ్యూస్ కోట్ల సంఖ్యకు చేరాయి. ఇంత భారీ సంఖ్యలో వ్యూస్ రావడం వెనుక పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఉన్నాయన్న వ్యాఖ్యలు అప్పుడే వినిపించాయి. నిజానికి ఒకప్పుడు ఆప్‌లో పనిచేసిన అభిజీత్ దీప్కే గురించి ఎక్కువ మందికి తెలియదు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే కొంత మందికి రాత్రికి రాత్రే ప్రాచుర్యం లభిస్తుంది. అలాంటి వారి జాబితాలో ఇప్పుడు దీప్కే ఉన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో క్రెడిట్ కాక్రోచ్ జనతా పార్టీకే దక్కింది. అప్పుడు ప్రధాన ప్రతిపక్షాలు వెనకబడ్డాయి. ఇప్పుడు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా విషయమై 'ఇండి' కూటమి ముందు వరుసలో ఉండి ఆందోళన చేస్తోంది. నీట్ వ్యవహారానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆందోళన విషయంలో కఠినమైన వైఖరితో వ్యవహరిస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళనకు దిగకుండా నిర్బంధాలు విధించారు. ఆ పార్టీకి చెందిన ముఖ్యులను అరెస్టు చేశారు. దీంతో ఓట్ చోరీ వ్యతిరేక ఉద్యమంలో సీజేపీ పాత్ర పరిమితంగానే ఉంది. అయితే, సీజేపీ లేని కొరత కనిపించకుండా మొత్తం షోను రాహుల్‌గాంధీ హైజాక్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించడంతో మొదలైన కాంగ్రెస్ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి.

## మహాలక్ష్మి పథకం, పండుగ బస్సుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేవు : టీజీఎస్ ఆర్టీసీ

### మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలపై టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం స్పష్టతలి

మాజీ మంత్రి , బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సోషల్ మీడియా వేదికగా టీజీఎస్ ఆర్టీసీ నిర్వహణపై చేసిన ఆరోపణలకు యాజమాన్యం స్పష్టత ఇచ్చింది. పండుగల సమయంలో బస్సు టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక బస్సుల రద్దుకు సంబంధించి హరీష్ రావు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని సంస్థ స్పష్టం చేస్తోంది. పండుగల సమయాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా టికెట్ ధరల నియంత్రణ, నిర్ణయాలు 2003వ సంవత్సరానికి చెందిన జీవో ఆధారంగా నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని సంస్థ తెలిపింది. సంస్థలో ఎలాంటి అదనపు భారం మోపకుండా నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాలక్ష్మి" ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని, ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. అదేవిధంగా, దసరా పండుగ వేళ బస్సు సర్వీసులను తగ్గించలేదని... ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పండుగవేళ ఊర్లకెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ఈసారి ప్రత్యేకంగా 7,000 అదనపు బస్సులను ఏర్పాటు చేశామని, ఈ నెల 10వ తేదీ నుండి ఇప్పటివరకు కేటాయించిన అదనపు బస్సుల్లో 97 శాతం సర్వీసులను విజయవంతంగా నడిపించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చామని తెలపడం జరిగింది. అదేవిధంగా సంస్థ ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షలు చేస్తూ ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ?ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలు అందించడమే లక్ష్యంగా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిరంతరం శ్రమిస్తోంది

## ఒకరికి కోత.. మరొకరికి పెంపు.. ఇదేం వివక్ష?



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో 1195 తీసుకురావడం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి ఇవాళ బంజారాహిల్స్‌ని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు ఉండగా, వారిలో కొంతమంది వేతనాలను రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు తగ్గించారని కవిత తెలిపారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, ద్రవ్యోల్బణం నానాటికీ అధికమవుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగుల జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. కొందరు ఉద్యోగుల వేతనాలను తగ్గించి, మరికొం దరి జీతాలను పెంచడం ఏమిటని నిలదీశారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఇంత వివక్ష ఎందుకు చూపుతోందని ప్రశ్నిం చారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల వేతనాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వారికి సమయానికి జీతాలు చెల్లించ డం లేదని ఆరోపించారు. ఉద్యోగుల శ్రమను దోచుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వెంటనే స్పందించాలని కవిత డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఏటా 5 శాతం వేతనాలు పెంచాలని కేంద్ర నిబంధనల్లో ఉన్నప్పటికీ, జీతాలు

తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం చేయడం లేదని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలులిలి

### మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి పొన్నం ప్రభాకర్ సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా



### ఉండాలని గౌరమ్మను ప్రార్థించాలని మహిళలను కోరిన మంత్రి

హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా గౌరమ్మను పూజిస్తూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ఆందోళన ఉందని, మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ వ్యవసాయానికి అవసరమైన సమృద్ధి వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా జీవించాలని గౌరమ్మను ప్రార్థించాలని సూచించారు. బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సును కోరుకునే మహిళలు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కూడా ప్రార్థించాలని అన్నారు.రంగురంగుల పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు, ఆడపడుచులు అందరూ కలిసి ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను

## 'ఓటు చోరీ'కి వాళ్లు మూల్యం చెల్లించుకుంటారు! - రాహుల్

మొదటి పేజీ తరువాయి

ఇది విద్యా వ్యవస్థ కాదు!

దేశంలో విద్యా వ్యవస్థ దారుణంగా తయారయ్యిందని కాంగ్రెస్ నేత విమర్శించారు. డబ్బు, అధికారం లేకుంటే.. లేదా.. ఇంగ్లిష్ రాకపోతే ఈ వ్యవస్థ ఏ మాత్రం ఆలోచించకుండా మిమ్మల్ని బయటకు నెట్టేస్తుందన్నారు. దీన్ని విద్యా వ్యవస్థగా పిలవలేమన్నారు. లక్షలాది మంది దేశ యువతను వ్యవస్థకు దూరంగా ఉంచేందుకు రూపొందించిన 'బహిష్కరణ వ్యవస్థ' అని విమర్శించారు. కొంత మంది విద్యార్థులతో జరిపిన సంభాషణ వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేసిన రాహుల్ ఈ విధంగా స్పందించారు.

## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా సాగుతున్నాయి. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ట్యాంక్‌బండ్ అమరవీరుల స్మారకం నుంచి మహా బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. 700 మంది కళాకారులు, 600 మందికిపైగా మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ట్యాంక్ బండ్‌పై ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, సినీనటుడు విజయ్ దేవరకొండ-రష్మిక దంపతులు పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకల్లో ఫైర్‌వర్క్స్, లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెదక్, ఆదిలాబాద్, జనగామ, నిజామాబాద్, వరంగల్ తదితర చోట్ల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో ఊరూవాడా పూలవనంగా మారింది. బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు, చిన్నారులు ఆడిపాడారు.

## కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

మొదటి పేజీ తరువాయి

దర్యాప్తునకు సిట్ ఏర్పాటు..

బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి (రాబజవఅంబ ాాంస్త్రఅఝితీఅ) ప్రధాన కార్యదర్శి మనోజ్ అగర్వాల్ కలకత్తా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఘటనపై దర్యాప్తునకు కలకత్తా హైకోర్టుకు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (రాఌ), ఫ్యాక్ట్-ఫైండింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. సిట్‌లో ఎస్టీఎఫ్, సీఐడీ సహా ఇతర దర్యాప్తు సంస్థల అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రూ.25 లక్షల పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. గాయపడిన వారికి అయ్యే పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

## ఆర్టీసీ టికెట్ ధరలు పెంచి పండుగ సంబురం లేకుండా చేశారు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ టికెట్ ధరలను పెంచి ప్రజలకు పండుగ సంబురం లేకుండా చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రెగ్యులర్ బస్సులు తగ్గించి, స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లులు పెట్టడం దారుణమన్నారు. ఈ మేరకు హరీశ్‌రావు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు టికెట్ ధర రూ.230 ఉంటే ఏకంగా రూ.400కు పెంచారన్నారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు రూ.220 ఉంటే.. ఇప్పుడు రూ.290కి పైగా వసూలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రూట్లలో టికెట్ ఛార్జీలు డబుల్ చేసి జేబులు గుల్ల చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్ గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి దోపిడీ చేస్తున్నారన్నారు. ఇప్పటికే మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ టికెట్ ఛార్జీలను 5 సార్లు పెంచారని.. ఇప్పుడు పండుగల పేరుతో డబుల్ ఛార్జీలు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు.

## ఓటమి భయంతోనే వైకాపా నేతల అరాచకాలు: ధూళిపాళ్ల నరేంద్ర

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: ప్రభుత్వంపై బురదజల్లే రాజకీయాలను వైకాపా ఇకనైనా మానుకోవాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర హితవు పలికారు. ఓటమి భయంతోనే వైకాపా నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆక్షేపించారు. పోలింగ్ కేంద్రాలకు వీధి గూండాల మాదిరిగా వెళ్లి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. "వైకాపా అరాచకాలు మాపై నెట్టాలని చూస్తున్నారు. మేం అడ్డుకోవాలంటే ఒక్క క్షణం పట్టదు.. కానీ, అది మా పద్ధతి అది కాదు. మీ దౌర్జన్యాలపై ప్రజలు తిరుగుబాటు చేసినా ఇంకా బుద్ధి రాలేదు. జనాన్ని పోగుచేసుకొని దౌర్జన్యంగా వెళ్తుంటే.. పోలీసులు అడ్డుకోరా? అడ్డుకుంటే.. వాళ్లపైనా రాళ్లతో దాడులు చేస్తారా?

అరాచకాలు, దౌర్జన్యాలు చేసి.. ఇతరులపై నెట్టాలని చూడటం సరికాదు. ఐదు చోట్ల జరిగిన ఘటనలను చూపి.. రాష్ట్రమంతా జరిగినట్లు చూపిస్తారా?తెదేపా తరఫున నామినేషన్లు వేయాలని వస్తే అడ్డుకోవడాన్ని ఏమనాలి?అద్భుతంగా అభివృద్ధి చేశామని జగన్ పదేపదే చెబుతున్నారు. అద్భుతంగా అభివృద్ధి చేసి ఉంటే.. ప్రజలు మీకు 11 సీట్లు ఎందుకు ఇచ్చారు? నాటి ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్‌ను సీఎం హోదాలో జగన్ వేధించలేదా? రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న కమిషనర్ కుటుంబాన్ని జగన్ బెదిరించలేదా? నాడు స్థానిక ఎన్నికలను అరాచకాలకు అడ్డాగా మార్చింది జగన్ కాదా? ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలని మేమూ కోరుకుంటున్నాం. ప్రభుత్వంపై బురదజల్లే రాజకీయాలు ఇకనైనా మానుకోవాలి" అని ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి



పాడేరు: అల్లూరి జిల్లా పాడేరు మండలం చింతలవీధి గ్రామానికి చెందిన బురిడి గాసన్న (42) శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆయనను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గాసన్న అత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం:దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

- కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు అబద్ధాల దగాపాలన
- 420 హామీలు ఎగ్గొట్టిన చార్ సౌ బీస్ కాంగ్రెస్ ప్రభుత్వం
- హామీలు అమలయ్యే వరకు ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ రాజీలేని పోరాటం

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18.దేవరకొండ. నల్గొండ జిల్లా ప్రతినిధి. ఎండీ. తన్వీర్**





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోనీ పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన యువకులు పలువురు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను ఎగ్గొట్టి, అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని, ఇది 'దగాపాలన' అని విమర్శించారు.ప్రభుత్వం అమలు చేయని హామీల కారణంగా వివిధ వర్గాల ప్రజలకు చెల్లించాల్సిన బకాయిలను రమావత్ రవీంద్ర కుమార్ వివరించారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో మహిళకు రూ.85,000 బకాయి పడిందన్నారు. కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటికే చెక్కులు పొందిన సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం బకాయి ఉందన్నారు.అర్హులైన మహిళా విద్యార్థినులకు ఉచిత స్కూటర్లు ఇస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని అన్నారు.ఎకరానికి రూ.15,000 రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి, పాత పథకం కింద అందాల్సిన మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. నాలుగు ఎకరాల రైతుకు రైతు భరోసా రూపంలోనే దాదాపు రూ.1,02,000 బకాయి ఉందన్నారు. రుణమాఫీ విషయంలోనూ రూ.2 లక్షల పూర్తి రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు.వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ.500 బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎకరానికి రూ.12,500 చొప్పున గత ఆరు పంటలకు కలిపి రైతుకు రూ.75,000 వరకు బోనస్ బకాయి ఉందన్నారు.వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు ఇస్తున్న రూ.2,000 పింఛన్‌ను రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. పెంచాల్సిన రూ.2,000 చొప్పున ఒక్కో లబ్ధిదారునికి రూ.68,000 బకాయి పడిందన్నారు. దివ్యాంగులకు రూ.6,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఒక్కో దివ్యాంగుడికి రూ.66,000 బకాయి ఉందన్నారు.వ్యవసాయ, ఉపాధి కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండేళ్లకు రూ.24,000 చొప్పున బకాయి ఉందన్నారు. ఆటో డ్రైవర్లకు కూడా ఏడాదికి రూ.12,000 చొప్పున రెండేళ్లకు రూ.24,000 ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు.విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డుల హామీని అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో నిరుద్యోగికి రూ.1,36,000 బకాయి పడిందన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేదలకు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకుండా రూ.5 నుంచి రూ.6 లక్షల వరకు అప్పుల భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. ఉద్యోగులకు 6 డీఏలు, పీఆర్సీ అమలు చేయకుండా అప్పుల సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.

రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు ఇలా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వరకు, హామీలు పూర్తిస్థాయిలో అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలో రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజి రెడ్డి, అర్వపల్లి నర్సింహా, తోటకూరి పరమేష్,సర్పంచులు రైనబోయిన శ్రీను,రాజేందర్ రెడ్డి,బొడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి,ఎర్ర వంశీ,నాగరాజు,రమేష్,సైదులు, గిరి,రాంబాబు, శివ కుమార్,తదితరులు ఉన్నారు,

పార్టీలో చేరిన వారు ఎర్ర నరేందర్, వట్టేపు సైదులు, వట్టేపు గిరి, ఎర్ర ఉదయ్, చంటి,మహేష్,ఆకాష్, నర్సింహ,పవన్,తదితరులు ఉన్నారు.

# దుర్గాష్టమి సందర్భంగా వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- దుర్గాదేవిగా రుద్రేశ్వరి.. శాకాంబరి దేవిగా అమ్మవారి దర్శనం

**హనుమకొండ, అక్టోబర్ 18(జనసముద్రం)**

చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం అమ్మవారిని దుర్గాదేవిగా, మధ్యాహ్నం వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం నవదుర్గార్చనలు, దేవ్యథర్వశీర్ష పారాయణం, సహస్రనామ పారాయణం, లక్ష్మీనారాయణ హృదయ పారాయణం, మహావిద్యా పారాయణాలు, సుందరకాండ పారాయణం నిర్వహించారు. అనంతరం కోన శ్రీకర్ దంపతులు సమర్పించిన బెండకాయ, దొండకాయ, కాకరకాయ, టమాటా, వంకాయ, క్యారెట్, పాలకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, సొరకాయలు, రాచగుమ్మడి, నిమ్మకాయలు తదితర



కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు.పురాణాల ప్రకారం దుర్గముడు అనే రాక్షసుడిని అమ్మవారు సంహరించిన పవిత్ర దినం కావడంతో అష్టమిని దుర్గాష్టమిగా జరుపుకుంటారని అర్చకులు తెలిపారు.ఆదిపరాశక్తి సమస్త సృష్టికి మూలమని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సకల ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు.దుర్గాష్టమి సందర్భంగా యాగశాలలో శ్రీ లక్ష్మీ, దుర్గ, సరస్వతీ దేవతల సమేతంగా 18 అధ్యాయాలతో మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం సద్దుల బతుకమ్మను పల్లకిలో ప్రతిష్ఠించి, రుద్రేశ్వరి దేవిని అశ్వవాహనంపై పల్లకీ సేవగా ఊరేగించారు.ఆలయంలో నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకుడు పులి రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ తదితరులు పాల్గొని సేవలందించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, గంగు మణికంఠ శర్మ, భరత్ శర్మ వైదిక కార్యక్రమాలను నిర్వహించగా, ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అధిష్టానం ఆదేశిస్తే జనసేన పార్టీ తరపున జడ్పిటిసిగా నేను పోటీకి సిద్ధం

- ఎస్సీ రిజర్వడ్ స్థానంలో సీట్లు ఇవ్వటం గొప్ప కాదు
- జనరల్ స్థానాల్లో ఎస్సీ సామాజిక వర్గం నుండి పోటీలో ఉంచాలి
- ఎస్సీల మీద ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలి నల్లి నాగరాజు

**మొగల్తూరు అక్టోబర్ 17 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**



ప్రజా సమస్యలపై పోరాటం, సేవా కార్యక్రమాలతో కొనసాగుతున్న ప్రజా నాయకుడు నల్లి నాగరాజు ప్రస్థానం జనరల్ కేటగిరీకి కేటాయించిన జెడ్పీటీసీ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు నల్లి నాగరాజు పోటీకి సిద్ధమవుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ, నిరంతరం ప్రజా సమస్యలపై తన కార్యకలాపాలను కొనసాగిస్తూ ప్రజల్లో ఉన్నారు. నల్లి నాగరాజు గత కొంతకాలంగా కులమతాలకు అతీతంగా వివిధ ప్రజా సమస్యలపై స్పందిస్తూ బాధితుల తరపున అధికారులను ప్రశ్నిస్తూ స్థానికంగా అన్యాయం, ప్రజా సమస్యలు ఎదురైన సందర్భాల్లో వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేయడం ద్వారా ప్రజా సమస్యలపై తనదైన ముద్ర వేసుకున్నారు.

### కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ఆహారం కోసం ఎవరు ఇబ్బంది పడినా తాను ఆహారం అందజేసిన వీడియోలు సోషల్ మీడియా వేదికగా చెప్పి అనేక మందికి ఆహారం అందించారు. హోటళ్లు లేక తినడానికి ఫుడ్ దొరకని టైమ్ లో అనేక మందికి ఆహారం ప్యాకెట్లను పంపిణీ చేయడంతో పాటు కాయగూరలు నిత్యావసరాలు కూడా అందించి ప్రజాసేవలో తన నిబద్ధతను చాటుకున్నారు.

అనేక సార్లు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి సేవే లక్ష్యంగా కష్టకాలంలో రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమాలు స్థానికంగా గుర్తింపు పొందాయి.

### పౌర హక్కుల పరిరక్షణలో భాగస్వామ్యం



కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధిగా నాగరాజు ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, పౌర సమస్యలకు సంబంధించిన అంశాలపై పనిచేశారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు, హక్కుల విషయంలో సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేశారు.

### మాల మహానాడు నాయకుడిగా ఉద్యమాలు

మాల మహానాడు నాయకుడిగా సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులకు సంబంధించిన పలు ఉద్యమాల్లో నాగరాజు పాల్గొన్నారు. కులపరమైన సమస్యలతో పాటు సామాజిక న్యాయం, ప్రజా హక్కులకు సంబంధించిన విస్తృత అంశాలపై కూడా ఉద్యమాలు నిర్వహించినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై పోరాటం

జర్నలిస్టుగా కూడా నల్లి నాగరాజు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, అధికారుల దృష్టికి వెళ్లాల్సిన సమస్యలను వార్తల రూపంలో వెలుగులోకి తీసుకువస్తున్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారం కోసం కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

### గత ఓటమి తర్వాతా కొనసాగిన ప్రజా ప్రస్థానం

గత స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేసిన నాగరాజు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం కూడా ప్రజా కార్యక్రమాలకు దూరం కాకుండా సామాజిక, పౌర హక్కుల, ప్రజా సమస్యల అంశాలపై తన కార్యకలాపాలను కొనసాగించారు. "గత ఎన్నికల్లో ఎదురైన ఫలితం తన ప్రజా ప్రయాణానికి ముగింపు కాదని, ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ఉండటమే తన లక్ష్యమని" నల్లి నాగరాజు పేర్కొన్నారు.

ప్రస్తుతం జనరల్ జెడ్పీటీసీ స్థానంలో పోటీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో గతంలో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు, సామాజిక ఉద్యమాలు, జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై చేసిన కృషి చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా జనరల్ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు పోటీకి రావడం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే నాయకత్వానికి ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో నల్లి నాగరాజు జెడ్పీటీసీ అభ్యర్థిత్వం స్థానిక రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయాలిమంత్రి అజారుద్దీన్‌ను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్

## నాలుగు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు



**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18.దేవరకొండ నల్గొండ జిల్లా.ప్రతినిధి ఎండీ. తన్వీర్**

దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి అజారుద్దీన్‌ను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం, క్రైస్తవ మైనారిటీల సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చేందుకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదివారం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనారిటీల కోసం దేవరకొండ, చింతపల్లి, డిండి ప్రాంతాల్లో ఒక్కో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.50 లక్షల చొప్పున మొత్తం రూ.1.50 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు అదేవిధంగా దేవరకొండలో క్రైస్తవ మైనారిటీల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.75 లక్షలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు నిర్మాణాలకు కలిపి మొత్తం రూ.2.25 కోట్ల నిధులు అవసరమవుతాయని వివరించారు.మైనారిటీ వర్గాల ప్రజలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడానికి విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో తగిన వసతులు కల్పించడం ద్వారా మైనారిటీ వర్గాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించవచ్చని వివరించారు.దేవరకొండ నియోజకవర్గంలోని మైనారిటీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా త్వరితగతిన మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు

# రైస్ మిల్లు కూలీల వేతనాలు అల వెన్సులు పెంచాలని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల దేశపతి డిమాండ్ చేస్తూ కోరినారు

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అల్వాల రవి.**



పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న డ్రైవర్లు, దినసరి కూలీల వేతనాలు, అలవెన్సులు పెంచాలని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లుల యాజమాన్యాలను కోరారు.

ఆదివారం హుజూర్‌నగర్ మార్కెట్ యార్డులో తురక రమేష్ అధ్యక్షతన నిర్వహించిన రైస్ మిల్లు కార్మికుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్ మిల్లు డ్రైవర్ల రెండేళ్ల వేతన ఒప్పందం ఈ నెల 31వ తేదీతో ముగియనుండగా, దినసరి కూలీల ఒప్పందం డిసెంబర్ 31తో ముగియనుందని తెలిపారు.

రెండేళ్లకోసారి వేతనాలు, అలవెన్సులు పెంచాల్సి ఉన్నందున కార్మికులందరూ చర్చించి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ద్వారా యాజమాన్యాలకు తమ కోర్కెల వినతిపత్రం అందించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం కిలో బియ్యం ధర రూ.40 నుంచి రూ.80 వరకు పెరిగిందని, వంటనూనెతో పాటు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరిగాయని రోషపతి అన్నారు. ధరల పెరుగుదలతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. యాజమాన్యాలు స్పందించి కార్మికుల వేతనాలు, అలవెన్సుల పెంపు సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు.

ఈ సమావేశంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గుండెబోయిన వెంకన్న యాదవ్, కంకణాల రామయ్య, తురక రమేష్, వెంకన్న, స్వరూప, నాగమణి, నాగరాజు, శ్రీనివాస్, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు,
టీఎన్టీయూసీ, హుజూర్‌నగర్

# అమరావతి పార్టీ తరపున మున్సిపల్ చైర్ పర్సన్ గా నామినేషన్ వేసిన అందుగుల జ్యోతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 18;**




మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా అమరావతి పార్టీ తరపున అందుగుల జ్యోతి నామినేషన్ దాఖలు చేశారు. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి దగ్గరుండి ఆమె చేత నామినేషన్ దాఖలు చేయించటం విశేషం.

# .పోలవరం జెడ్పీటీసీ రేసులో మడకం లక్ష్మి..

# కూటమి తరపున దక్కే అవకాశం?

**•2019 ఎన్నికల్లో పార్టీ ఆదేశాలతో త్యాగం చేసిన టీడీపీ నాయకురాలు**

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, అక్టోబర్ 18,**



ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం , పోలవరం జెడ్పీటీసీ స్థానానికి కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి రేసులో తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖ ఆదివాసీ మహిళా నేత మడకం లక్ష్మి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమెకు ఈ అవకాశం దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి, గత 2019 జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో అనివార్య పరిస్థితుల్లో రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసినప్పటికీ.. పార్టీ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆమె అప్పట్లో పోటీ నుంచి గౌరవప్రదంగా విరమించుకున్నారు. పార్టీ అధినేత మాటను గౌరవించి వెనక్కి తగ్గిన ఆమె, అప్పటి నుంచి పార్టీ కోసం అహర్నిశలూ శ్రమిస్తూనే ఉన్నారు, ప్రజల్లో సేవలందిస్తూ.. పార్టీ కోసం నిరంతరం శ్రమ, ఒక ఆదివాసీ బిడ్డగా మడకం లక్ష్మి స్థానికంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నారు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం వెన్నంటి నిలిచి, కేడర్‌ను సమన్వయం చేయడంలో ఆమె ముందున్నారు. క్షేత్రస్థాయిలో ఆమెకున్న ప్రజాదరణ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతోంది, అధిష్ఠానం పరిశీలన.. పుష్కలంగా అవకాశాలు, పార్టీ కోసం గతంలో ఆమె చేసిన త్యాగాన్ని, సేవలను గుర్తించిన రాష్ట్ర స్థాయి మహిళా నేత ఒకరు ఆమెకు గట్టి మద్దతుగా నిలుస్తున్నారు, హైకమాండ్‌లో సదరు రాష్ట్ర మహిళా నేతకు గట్టి పట్టు ఉండటంతో, మడకం లక్ష్మికి ఈసారి కూటమి తరపున పోలవరం జెడ్పీటీసీ టికెట్ దక్కే అవకాశం అత్యంత పుష్కలంగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో బలంగా చర్చ జరుగుతోంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ను ఘనంగా సత్కరించిన ముటుకూరు ఏ ఈ ఎల్ సి సంఘం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 18:**



దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో ఆదివారం ఆంధ్ర ఇవాంజలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ను ఏ ఈ ఎల్ సి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా సంఘ కాపరి ,వెస్ట్ గుంటూరు సినడ్ పల్నాడు ఫీల్డ్ ఎక్స్ యాక్టింగ్ బిషప్, కటికల యేసుదానం మరియమ్మ లు మాట్లాడుతూ.. డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ది.11-10-2026 న మార్కాపురం జిల్లా ప్రెస్ క్లబ్ లో మహాత్మా గాంధీ జాతీయ శాంతి అవార్డు తీసుకోవడం జరిగిందని, అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ పేద ప్రజలకు అనాథలకు స్వచ్ఛందంగా గత 20 సంవత్సరముల నుండి ఆయన అందిస్తున్న సేవలకు గాను గ్లోబల్ హెల్త్ ఫౌండేషన్ వారు ఈ అవార్డును ఆయనకు అందజేయటం జరిగిందని, ఆయన అవార్డు తీసుకోవడం సంఘానికి గర్వకారణం అని ఒకపక్క సామాజికంగా మరోపక్క ఆధ్యాత్మికంగా పేదలకు స్వచ్ఛందంగా సేవలు అందించటం పట్ల ఆయనకు గతంలో కూడా అనేకమైన అవార్డులు రావడం జరిగిందని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఇంకా మెరుగైన సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చి డెలిగేట్ మాచర్ల యేసయ్య, సీనియర్ డెలిగేట్ మాచర్ల సామేలు , ముటుకూరు జడ్పీ హైస్కూల్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, పిసిసి మెంబర్ పులిమెల అచ్చయ్య, మాచర్ల చిన్న రోశయ్య, మాచర్ల ఆనందరావు, మాచర్ల వసంత్ మాట్లాడి ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ శాలువాలతో ఘనంగా సత్కరించిన ఏ ఎల్ సి సంఘం అంతటికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందని సమాజంలో మరింత సేవలు అందించటానికి నాలో ఉత్సాహాన్ని కలిగించిందని ,మరింత బాధ్యతను పెంచిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పీసీసీలు సంఘ పెద్దలు, పురుషులు,స్త్రీల సమాజం తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**•27 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోస్వాధీనం**

**•చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**•సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి.**

**నెల్లూరు, అక్టోబర్ 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



బుచ్చిరెడ్డిపాలెం: పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా బుచ్చిరెడ్డిపాలెం పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై ఉమాశంకర్,ఆధ్వర్యంలోబుచ్చిరెడ్డిపాలెం తన సిబ్బంది కలిసి పట్టణంలోని కాశీపాలెం, పీర్లసావిటి ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు చేపట్టారు. వాహనాల పత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఆపరేషన్ త్రిశూల్పై పోలీసులు అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల బారినపడి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.ప్రస్తుతం పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే ప్రచారాలకు దూరంగా ఉండాలని పోలీసులు కోరారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో కొడవలూరు సీఐ దుర్గాప్రసాద్‌తో పాటు కొడవలూరు, విడవలూరు, తోటపల్లిగూడూరు ఎస్ఐలు, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోండి - ఎస్ఐ సుధీర్

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ అక్టోబర్ 18/ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు భీమడోలు సీఐ శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ద్వారకా తిరుమల ఎస్ఐ. టి సుధీర్ గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... రానున్న లోకల్ బాడీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల కోసం గ్రామాల్లో వర్గాలుగా విడిపోయి వైషమ్యాలు పెంచుకోవద్దని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనలు ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, ట్రబుల్ మేకర్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటేయాలని, పోలీస్ శాఖ పూర్తి భద్రత కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షం.. నేలమట్టమైన వరి పంట.

**- రాత్రికి రాత్రే తుడిచిపెట్టుకుపోయిన రైతు కష్టం.**

**- ఆదుకోవాలని ప్రభుత్వం, అధికారులకు విజ్ఞప్తి**

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్,అక్టోబర్ 18.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల వ్యాప్తంగా శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఆకస్మిక ఈదురుగాలులు, వర్షం కారణంగా మండలంలోని పలు గ్రామాలు, దిగువ ప్రాంతాల్లో రైతులు ఎంతో ఆశగా పెంచుకున్న వరి పంట తీవ్రంగా నష్టపోయింది. చేతికి వచ్చిన పంట నేలకొరగడంతో రైతులకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల ధాటికి వందలాది ఎకరాల్లో పిలకదశ నుంచి పొట్ట దశకు, అలాగే కోత దశకు వచ్చిన వరి పైర్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. వర్షపు నీరు చేన్లలో చేరడంతో పంట తడిసి ముద్దయి కుళ్ళిపోయే ప్రమాదం ఉందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**- కన్నీరు మున్నీరవుతున్న అన్నదాతలు:**

విత్తనాలు వేసిన నాటి నుండి ఎరువులు, పురుగుమందుల వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని, తీరా పంట చేతికి వచ్చే సమయంలో దేవుడు కన్నుకుట్టాడని రైతులు వాపోతున్నారు. ఆకస్మిక వర్షంతో... పడ్డ శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరైందని, అసలు పెట్టుబడి కూడా వచ్చేలా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలి:**

మండల వ్యాప్తంగా దెబ్బతిన్న పంట పొలాలను అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పంట నష్టాన్ని అంచనా వేసి తమకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని రైతాంగం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది. లేనిపక్షంలో అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా కోలుకోవడం కష్టమవుతుందని ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పేరుపాలెం నార్త్ సర్పంచ్ బరిలో ఇంజేటి కుమార్ స్వామి

**స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం**

**మొగల్తూరు అక్టోబర్ 18 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు ఇంజేటి కుమార్ స్వామి స్వతంత్ర అభ్యర్థిగా ముందుకు వచ్చారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలవుతున్న తరుణంలో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవనున్నట్లు ప్రకటించడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా..**

గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలు సర్పంచ్ ఎన్నికల్లో కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఇంజేటి కుమార్ స్వామి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో గ్రామంలో ఎన్నికల వాతావరణం నెలకొంటోంది.

**ఓటర్ల తీర్పుపై ఆసక్తి**

పేరుపాలెం నార్త్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల మధ్య ఎలాంటి పోటీ నెలకొంటుంది? గ్రామ ఓటర్లు ఎవరికి మద్దతు పలుకుతారు? స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న ఇంజేటి కుమార్ స్వామికి ప్రజల నుంచి ఎలాంటి స్పందన లభిస్తుంది? అన్న అంశాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

## నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కొత్తపల్లి శైలజ నామినేషన్



**నరసాపురం అక్టోబర్ 18 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కూటమి తరపున మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ భార్య కొత్తపల్లి శైలజ నామినేషన్ సమర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి సంబంధించి ఆమె మధ్యాహ్నం తన నివాసం నుంచి బయలుదేరి ర్యాలీ గా అభిమానులతో మున్సిపల్ కార్యాలయం లో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు నామినేషన్ దాఖలు చేయడంతో నరసాపురం రాజకీయాల్లో ఎన్నికల సందడి నెలకొంది. కూటమి అభ్యర్థిగా కొత్తపల్లి శైలజ బరిలోకి దిగడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## శ్రీ దుర్గా దేవిగా దర్శనమిచ్చిన కుంకుళ్లమ్మ

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 18/ద్వారకా తిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో ఎనిమిదవ రోజైన ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బంగారు ఆభరణాలతో, పట్టు వస్త్రాలతో మెరిసిపోతున్న అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కుంకుమ పూజలు, లక్ష్మీ స్తోత్ర పారాయణం, చండీ హోమం శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రెస్ అకాడమీ చైర్మన్, ఏపియూడబ్ల్యూజే నాయకులు

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 18;**

ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎస్.ఎన్. మీరా కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం గుంటూరు లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు మరియు నాయకులు, మిత్రులు పాల్గొన్నారు.



# ఉప్పుటేరు అటవీ భూముల్లో హెచ్చరిక బోర్డుల తొలగింపు!

- 26 ఎకరాల భూమికి రక్షణ ఏదీ?
- అటవీ భూముల రక్షణలో నిర్లక్ష్యమా?
- బోర్డులు తొలగించడంపై అనుమానాలు ఎన్నో!
- వర్షం పడగానే బోర్డులు మాయం
- ఆక్రమణల ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించాలి

**నెల్లూరు, అక్టోబర్ 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉప్పుటేరు అటవీ భూముల పరిరక్షణపై మరోసారి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లా,వాకాడు మండలం నిడిగుర్తి పంచాయతీ పరిధిలోని వల్లమేడు సమీపంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించబడినట్లు సమాచారం.26 ఎకరాల అటవీ భూమిని గుర్తించి అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులే కనిపించకుండా పోవడంపై గ్రామస్థులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఎండల్లో ఏర్పాటు చేసిన బోర్డులు వర్షం పడగానే తొలగిపోవడం వెనుక ఆంతర్యమేమిటని గతంలో ఉప్పుటేరు భూములను జేసీబీ,హిటాచీ యంత్రాలతో చదును చేస్తున్నారంటూ గ్రామస్థులు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.ఈ వ్యవహారంపై గతంలో సోషల్ మీడియాలోవరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన సంబంధిత అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి 856 సర్వే నంబరులో 26 ఎకరాల భూమిని అటవీ శాఖ పరిధిలో ఉన్నట్లు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి



సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు కూడా అధికారులు గతంలో వెల్లడించారు. ఐతే ఇప్పుడు బోర్డులు తొలగించిన వారెవరు?అటవీ భూముల్లో అనధికార ప్రవేశం,ఆక్రమణలను నిరోధించేందుకు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించబడినట్లు వస్తున్న సమాచారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఆ బోర్డులను ఎవరు తొలగించారు? ఏ కారణంతో తొలగించారు? అధికారుల దృష్టికి ఈ విషయం వచ్చిందా? వచ్చినట్లయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వ భూముల హద్దులను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన బోర్డులకే రక్షణ లేకపోతే,గుర్తించిన అటవీ భూమిని ఎలా పరిరక్షిస్తారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.బోర్డులు తొలగించబడినట్లు వచ్చిన సమాచారంపై అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందనీ వర్షంతో బోర్డులు మాయమయ్యాయా? తొలగించారా?ఎండలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు వర్షం పడగానే తొలగించబడినట్లు ప్రచారం జరుగుతుండటంతో గ్రామస్థుల్లో అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.అయితే బోర్డులను ఉద్దేశపూర్వకంగా ఎవరు తొలగించారనే విషయం ఇంకా అధికారికంగా నిర్ధారణ కాలేదు.ప్రకృతి కారణంగా అవి దెబ్బతిన్నాయా,ఎవరైనా తొలగించారా అన్నది అధికారులు విచారణ ద్వారా తేల్చాల్సి ఉంది.అటవీ భూముల విషయంలో ఇప్పటికే ఆక్రమణ ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో బోర్డుల తొలగింపు వ్యవహారాన్ని సాధారణ అంశంగా తీసుకోకుండా సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతు బోర్డులు తొలగించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గతంలో ఇచ్చిన హామీల అమలు ఏది?అటవీ భూమిని ఆక్రమించినట్లు నిర్ధారణ అయితే భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని రేంజర్ త్రినాథ్ రెడ్డి గతంలో వెల్లడించినట్లు సమాచారం.అయితే బోర్డుల ఏర్పాటు,నోటీసుల జారీ అనంతరం తీసుకున్న చర్యలపై స్పష్టమైన వివరాలు ప్రజలకు తెలియాల్సి ఉంది.అటవీ భూముల్లో చదును పనులు జరిగాయా? భూమి స్వరూపం మారిందా? ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయిందా? అనే అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక వెల్లడించాలని ఉప్పుటేరు అటవీ భూముల పరిరక్షణపై జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.బోర్డుల తొలగింపుపై విచారణ జరిపి,భూమి హద్దులను మరోసారి పరిశీలించి,అటవీ భూమికి శాశ్వత రక్షణ కల్పించాలని సంబంధిత అధికారుల విధుల నిర్వహణపైనా అవసరమైతే విచారణ చేపట్టాలని కోరుతున్నారు.ఇప్పటికే సంయుక్త సర్వే ద్వారా 26 ఎకరాలను అటవీ భూమిగా గుర్తించిన నేపథ్యంలో,ఆ భూమి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అటవీ శాఖ స్పష్టత ఇవ్వాల్సి అవసరం ఎంతైనా ఉందనీ బోర్డులు ఏర్పాటు చేయడంతోనే బాధ్యత ముగియకుండా,భూమిని కాపాడేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని బోర్డుల తొలగింపు వెనుక వాస్తవాలు ఏమిటి? వాటిని తొలగించింది ఎవరు? అటవీ శాఖ తదుపరి చర్యలేమిటి? అన్న ప్రశ్నలకు అధికారుల సమాధానాల కోసం మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# "పెయిడ్ న్యూస్"పై ప్రత్యేక నిఘా

- జిల్లా స్థాయిలో ఎంసీఎంసీ ఏర్పాటు
- పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 18;**

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రకటనలకు ముందస్తు ధ్రువీకరణ తప్పనిసరిగా పొందాలని పల్నాడు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్ల స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో 'పెయిడ్ న్యూస్'ను గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులు నం. 170/రాజుజ-భీ1/2026, తేదీ 26.03.2026 ప్రకారం రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు, మీడియా సంస్థలు ఎన్నికల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**ప్రకటనల ధ్రువీకరణకు ప్రత్యేక కమిటీలు**

రాజకీయ ప్రకటనల ముందస్తు ధ్రువీకరణ కోసం పట్టణ స్థానిక సంస్థల స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్యులుగా వ్యవహరిస్తారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా, జెడ్పీ సీఈవో, సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్యులుగా కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు.

జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని ఏర్పాటు చేసి, కలెక్టరేట్‌లో కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రకటనల ధ్రువీకరణకు అవసరమైన దరఖాస్తులను నిర్దేశిత పత్రాలతో కమిటీ




కార్యాలయంలో సమర్పించాలి.

**ఎలక్ట్రానిక్, డిజిటల్ ప్రకటనలకు ముందస్తు అనుమతి**

టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, రేడియో, సినిమా థియేటర్లు, ఈ-పేపర్లు, ఆడియో-విజువల్ ప్రదర్శనలు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ సందేశాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసే రాజకీయ ప్రకటనలకు వర్తించే నిబంధనల ప్రకారం ముందస్తు ధ్రువీకరణ పొందాలి. ధ్రువీకరణ తప్పనిసరైన ప్రకటనలను అనుమతి పొందిన తర్వాతే ప్రసారం లేదా ప్రచురణ చేయాలని కలెక్టర్ సూచించారు.

**మూడు రోజుల ముందే దరఖాస్తు చేయాలి**

రాజకీయ ప్రకటనల ధ్రువీకరణ కోసం నిర్దేశిత నమూనా (అనుబంధం-ఏ)లో దరఖాస్తు సమర్పించాలి. ప్రకటనకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రూపంలోని రెండు ప్రతులు, ధ్రువీకరించిన ట్రాన్స్‌క్రిప్ట్‌లు, వ్యయ వివరాలను జతచేయాలి. ప్రకటన ప్రసారం లేదా ప్రదర్శనకు ప్రతిపాదించిన తేదీకి కనీసం మూడు రోజుల ముందుగానే దరఖాస్తును కమిటీకి అందజేయాలి.పోలింగ్ ముగియడానికి ముందు ఉండే 48 గంటల నిశ్శబ్ద కాలంలో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన రాజకీయ ప్రకటనలు ప్రచారం చేయరాదని కలెక్టర్ తెలిపారు.

**'పెయిడ్ న్యూస్'పై నిరంతర పర్యవేక్షణ**

జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రచురితమయ్యే వార్తలు, విశ్లేషణలను ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుంది. నగదు లేదా ఇతర ప్రయోజనాలకు ప్రతిఫలంగా అభ్యర్థికి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వార్తలు, విశ్లేషణలు ప్రచురించినట్లు గుర్తిస్తే, సంబంధిత నిబంధనల ప్రకారం వాటిని పెయిడ్ న్యూస్‌గా పరిశీలిస్తారు.అభ్యర్థి ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన సందర్భాల్లో ప్రామాణిక ప్రకటనల రేట్ల ఆధారంగా ఖర్చును అంచనా వేసి, సంబంధిత అభ్యర్థికి నోటీసు జారీ చేస్తారు. వివరణ ఇచ్చేందుకు 48 గంటల గడువు కల్పించిన అనంతరం, నిబంధనల ప్రకారం నిర్ధారించిన మొత్తాన్ని అభ్యర్థి ఎన్నికల వ్యయ ఖాతాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటారు.ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రింటింగ్ ప్రెస్‌లు, కేబుల్ ఆపరేటర్లు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ కృతిక శుక్ల సూచించారు.

# స్థానిక ఎన్నికల వేళ కోవూరులో వైసీపీకి షాకుల మీద షాకులు

- టీడీపీలోకి 30 మందికిపైగా కీలక నేతలు
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలో చేరికలు
- బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు గ్రామ పంచాయతీకి చెందిన నేతల చేరిక
- టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న సీనియర్ నేత యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని నేతల వెల్లడి

**నెల్లూరు, అక్టోబర్ 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**





కోవూరు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరింది. బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు 30 మందికిపైగా సాయంత్రం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీపీఆర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రసాద్, సూరా మురళి ఆధ్వర్యంలో వచ్చిన నేతలకు వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కొందరు నేతల ఇళ్లకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వెళ్లడంపై బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు ప్రాంతాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు అసంతృప్తికి గురయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో తుమ్మల ప్రసాద్, సూరా మురళి ఆధ్వర్యంలో 30 మందికిపైగా నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా నేతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వేమిరెడ్డి దంపతుల మార్గదర్శకత్వంలో పనిచేస్తామని, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**టీడీపీలోనే కొనసాగాలని సీనియర్ నేత నిర్ణయం**

మరోవైపు, ఇటీవల తెలుగుదేశం పార్టీని వీడాలనే ఆలోచన చేసిన బుచ్చిరెడ్డిపాళెం సీనియర్ నేత యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకుని పార్టీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నారు. ఉదయం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో పార్టీ పెద్దలతో జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని ప్రకటించారు. అనంతరం బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలందరితో సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు.

ఒకవైపు పార్టీని వీడాలనే ఆలోచన చేసిన సీనియర్ నేత తిరిగి టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకోవడం, మరోవైపు వైఎస్సార్‌సీపీకి చెందిన 30 మందికిపైగా కీలక నేతలు తెలుగుదేశం పార్టీలో చేరడం కోవూరు నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ పరిణామాలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్‌ని మరింత పెంచాయి.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కి ఆహ్వానం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అక్టోబర్ 18;**

చాత్తాద శ్రీవైష్ణవ అయ్యవార్లచే ఈనెల 25వ తేదీన దుర్గి లోని వేణు గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 5గం.లకి నిర్వహించు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని ఆహ్వానించటం జరిగింది. ఎమ్మెల్యే తోపాటు యెనుముల కేశవరెడ్డి ని, యూత్ లీడర్స్ అక్కిరెడ్డి ని, చిరంజీవి రెడ్డి లను కూడా రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వాన పత్రిక అందించటం జరిగింది. దీనికి వారు సుముఖత వ్యక్తం చేసి, ఈ దైవ కార్యక్రమానికి వస్తున్నట్లుగా తెలిపారు.

## 29వ వార్డు టీడీపీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన దొడ్డా అచ్చమ్మ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 18;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన దొడ్డా అచ్చమ్మ మాచర్ల మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 29వ వార్డు టీడీపీ అభ్యర్థి గా నామినేషన్ వేశారు.

## 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జక్కం వీరకుమారి నామినేషన్

**నరసాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు**

**నరసాపురం అక్టోబర్ 18 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**



నరసాపురం మున్సిపాలిటీలో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జక్కం వీరకుమారి నామినేషన్ దాఖలు చేశారు. నరసాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికల ఇన్‌చార్జ్ జాన్ బాబు సమక్షంలో నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమం జరిగింది.

**ఎన్నికల బరిలోకి జక్కం వీరకుమారి**

21వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా జక్కం వీరకుమారి నామినేషన్ సమర్పించడంతో వార్డులో ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. స్థానికంగా ప్రజల సమస్యలను పరిష్కరించడం, వార్డు అభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాలు మున్సిపల్ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ నరసాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పిస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ, పరిశీలన తదితర ప్రక్రియలు నిర్వహించనున్నారు. 21వ వార్డుపై రాజకీయ వర్గాల దృష్టి జక్కం వీరకుమారి నామినేషన్ దాఖలు చేశారు. ఆమెతో జక్కం తాతయ్య, జక్కం దుర్గా నాగేశ్వరరావు, పావురాల దేసయ్య, కొల్లాటి శ్రీను, బెల్లంకొండ చింటూ, జక్కం వెంకయ్య తదితరులు ఉన్నారు.

# మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.

**- రంగురంగుల పూల శోభతో వెలిగిపోయిన బతుకమ్మ.**
**- కోలాటాలు, ఆటపాటలతో హోరెత్తించిన మహిళలు.**

పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్ , అక్టోబర్ 18.

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, పూల పండుగకు ప్రతీకగా నిలిచే "సద్దుల బతుకమ్మ" వేడుకలు పినపాక మండల కేంద్రంలోని రామాలయం, గ్రామపంచాయతీ కార్యాలయం నందు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. పండుగ చివరి రోజు కావడంతో మండలంలోని ప్రతి గ్రామంలో పండుగ శోభను సంతరించుకుంది. పినపాక గ్రామంలోబతుకమ్మ గద్దెల వద్దకు మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది.

**- రంగురంగుల పూలతో అలంకరణ,ప్రత్యేక పూజలు:**



ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన తొమ్మిది రోజుల వేడుకలు, సద్దుల బతుకమ్మతో ముగిశాయి. మహిళలు ఉదయమే తంగేడు,, చామంతి, బంతి, గులాబీ, వంటి నానారకాల ప్రకృతి సిద్ధమైన పువ్వులతో ఎంతో ముచ్చటగా, పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళల్లో సాంప్రదాయ దుస్తులు ధరించి, ఈ రంగు రంగుల బతుకమ్మలను గద్దెల వద్ద కొలువుదీర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- ఆటపాటలు, కోలాటాల కోలాహలం:**

బతుకమ్మల చుట్టూ మహిళలంతా వలయంగా చేరి జానపద బతుకమ్మ పాటలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఒకరికొకరు పోటీపడుతూ ఆడిన కోలాటాలు, చప్పట్ల



చప్పుడు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**- విశేషంగా పాల్గొన్న గ్రామ ప్రజలు:**

సద్దుల బతుకమ్మ సంబరాల్లో గ్రామానికి చెందిన మహిళలు, యువతులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

# వెల్దుర్తి మండల జడ్పీటీసీ రేసులో బత్తుల అంకమరావు



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 18;

మాచెర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం జడ్పీటీసీ అభ్యర్థి రేసులో తెలుగు దేశం పార్టీ సీనియర్ కార్యకర్త, పార్టీకి అహర్నిశలు కష్టపడిన క్రియాశీలక కార్యకర్తగా, నియోజక వర్గ ప్రజలకు సుపరిచితుడైన బత్తుల అంకమరావు ను మాచెర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు నరసరావుపేట పార్లమెంట్ శాసన సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆశీస్సులతో పోటీ లోకి దించటం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు ను వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**•క్రికెట్ లో విన్నర్, రన్నర్ లకు ట్రోఫీలు అందజేసిన గడికోట చెన్నారెడ్డి**

రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని ప్రజా చైతన్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గడికోట చెన్నారెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం నక్కావాండ్లపల్లి సమీపంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన వన్డే ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు ట్రోఫీలను



స్పాన్సర్ చేసిన చెన్నారెడ్డి.. విజేత శ్రీరాములు జట్టుకు, రన్నరప్ రమేష్ నాయక్ జట్టుకు ట్రోఫీలను అందజేశారు. రెండు మ్యాచ్‌ల్లోనూ అద్భుతమైన ప్రతిభ కనబరిచిన బాలాజీకి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో తనను కూడా భాగస్వామిని చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులోనూ క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజేత, రన్నరప్ జట్ల కెప్టెన్లు శ్రీరాములు, రమేష్ నాయక్‌లు గడికోట చెన్నారెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించి విజయవంతం చేసిన క్రీడాకారులకు, అలాగే మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన అన్నమయ్య జిల్లా క్రీడల అధికారి చంద్రశేఖర్‌తో పాటు

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

**అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**
**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

నెల్లూరు, అక్టోబర్ 18 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు సోమశిలరోడ్డులోని ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాలలో ఆత్మకూరు, సంగం, చేజర్ల, మర్రిపాడు, అనంతసాగరం, ఏ ఎస్ పేట, కలువాయి మండలాలకు సంబంధించి ఏర్పాటు చేయనున్న రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ సెంటర్ గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ సెంటర్లలో బారికేడింగ్ పక్కాగా చేపట్టాలని, ఎలాంటి ఇబ్బందులు





తలెత్తకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, మంచినీరు మొదలైన కనీస సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది రాకపోకలకు, పోలింగ్ సామగ్రి తరలింపునకు, వాహనాల రాకపోకలు, పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఆత్మకూర్ ఆర్డీవో పావని, సర్వే అధికారి కిషోర్, తాసిల్దార్ పద్మజ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# కొండాపూర్ గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి

వలిగొండ అక్టోబర్ 18 (జన సముద్రం) న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం పరిధిలో కొండాపూర్ గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి లావణ్య గ్రామ ప్రజలకు బతుకమ్మ, విజయదశమి, దీపావళి పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు అనువుగా ప్రత్యేకంగా మైదానాన్ని ఏర్పాటు చేశారు.

మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకునేందుకు సౌకర్యాలు కల్పించారు.

గ్రామంలోని మహిళలందరూ ఐకమత్యంతో పండుగలను





జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలను నింపాలని, దీపావళి ప్రతి ఇంటా వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

గ్రామాభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని కొప్పుల వెంకటరెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామ ప్రజలతో పాటు మండల, జిల్లా ప్రజలకు ఆయన మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, కొప్పుల వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 34వ వార్డు టీడీపీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన బాబుఖాన్ సతీమణి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 18;

స్థానిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మాచర్ల పట్టణ 34వ వార్డు టీడీపి అభ్యర్థిగా పఠాన్ బాబుఖాన్ సతీమణి నామినేషన్ వేయడం జరిగింది.



# MRPS కాప్రా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బట్టల పరమేశ్వర్‌కు సన్మానం

జనసముద్రం అక్టోబర్ 18

జవహర్‌నగర్: కాప్రా మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన బట్టల పరమేశ్వర్‌ను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ.. తనను సన్మానించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంఆర్‌పీఎస్ ఆశయ సాధనకు కృషి చేస్తానని, మాదిగల హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బూడిద నరేందర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తూటి శ్రీనివాస్, అంబాల విష్ణు, జినుక రఘు, దుర్గేష్, అనిల్, విశాల్, నరేష్, నానీ, ప్రవీణ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అలంకరణలో వాసవి అమ్మవారు

**నేడు భారీ అన్నదానం, రథోత్సవం**

జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ అక్టోబర్ 18/ద్వారకాతిరుమల

ద్వారకా తిరుమల క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



రేపు అన్నదానం, రథోత్సవం:

సోమవారం ఉదయం ఆలయంలో చండీ హోమం, అనంతరం గ్రామస్తులందరికీ భారీ అన్న సమారాధన, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో వాసవి మాత



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18:

ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రులలో ఎనిమిదవ రోజు ఆదివారం " దుర్గాష్టమి "సందర్భంగావాసవి మాత శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనం ఇస్తుంది. వాసవి మాత లో పట్టుచీర పూలు తో శోభాయ మణంగా అలంకరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు

రాత్రి 9 గంటలకు మహిషాసురవదా, మంత్రపుష్పం, మంగళ హారతులతో ,తీర్థ ప్రసాద వినియోగం జరిగింది..

# లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 18;

దేవీ నవరాత్రులు సందర్భంగా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారు శనివారం లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అక్టోబర్ 18;

దేవీ నవరాత్రులు సందర్భంగా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని కోలగుట్ల గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారు శనివారం లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.